క్లుప్తంగా

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి


పాఠశాల తనిఖీ చేస్తున్న ఎంఈఓ శంకర్

కల్హేర్(నారాయణఖేడ్): విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కల్హేర్ ఎంఈఓ శంకర్ తెలిపారు. సోమవారం బాచేపల్లిలో జెడ్పీహెచ్ఎస్, మహాత్మ జ్యోతిభాపూలే బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఎస్ఎస్‌సి ప్రత్యేక తరగతులు, విద్యార్థుల హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మవతి, హెచ్ఎం రాజు, సిఆర్‌పి అన్నపూర్ణ పాల్గొన్నారు.

యువతతోనే దేశాభివృద్ధి

చిట్కుల్ సర్పంచ్ నీలం మధు


సర్పంచ్ నీలం మధును సన్మానిస్తున్న యువకులు

జిన్నారం(పటాన్‌చెరు): యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చిట్కుల్ సర్పంచ్ నీలం మధు తెలిపారు. జిన్నారం గ్రామానికి చెందిన వంద మంది యువకులు చిట్కుల్ సర్పంచ్‌నీలం మధు ఆధ్వర్యంలో సోమవారం ఎన్ఎంఆర్ యువసేనలో చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువకులు తమ సైన్యంలో చేరేందుకు ముందుకు రావటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు వినోద్, రవి, సురేష్, భాస్కర్, ప్రవీణ్, పుట్టి భాస్కర్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట బృందావన్ కాలనీ అధ్యక్షుడిగా శ్రీకాంత్


నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న సభ్యులు

జోగిపేట(అందోల్): జోగిపేట బృందావన్ కాలనీ అధ్యక్షుడిగా న్యాయవాది అల్లె శ్రీకాంత్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రాత్రి కాలనీలో 2023–25 సంవత్సరానికి గాను సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

రేణుకా ఎల్లమ్మను దర్శించుకున్న నాయకులు


రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

నారాయణఖేడ్: కేంద్ర ఆహార సంస్థ సభ్యులు, విగ్రాం రామాగౌడ్ వెల్ఫేర్ పీపుల్స్ ట్రస్టు చైర్మన్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ సోమవారం నారాయఖేడ్‌లోని శ్రీరామమందిరంతో పాటు, ర్యాకల్ రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజాగౌడ్, వెంకాగౌడ్, రాజాగౌడ్ పాల్గొన్నారు.

బస్సుసర్వీసులను పెంచాలని వినతి


డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీకి ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ నాయకులు సోమవారం జీడిమెట్ల డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు రంజన్ యాదవ్, విజయ్‌రెడ్డి, సునీల్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ కౌన్సిలర్లతో మున్సిపల్ చైర్మన్ కుమ్మక్కు'

జోగిపేట(అందోల్): అధికార పార్టీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య కాంగ్రెస్ కౌన్సిలర్లతో లోపాయి కారి ఒప్పందం చేసుకొని బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారని కౌన్సిలర్లు దుర్గేష్, చందర్, నాగరాజు, భవానీ, భారతీలు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికార పార్టీ కౌన్సిలర్లను పట్టించుకోకుండా ప్రతిపక్ష పార్టీలతో చేతులు కలిపారని వారు ఆరోపించారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు


కోహీర్‌లో ఆస్పత్రి భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

కోహీర్(జహీరాబాద్): ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కోహీర్ పట్టణంలో రూ.11.50 కోట్లతో నిర్మించిన ఆస్పత్రి భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతా, శిశు సంక్షేమ కోసం రాష్ట్రంలో వంద ఆస్పత్రుల్లో ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ప్రతీ మంగళవారం మహిళల ఆరోగ్య సమస్యలపై మహిళా వైద్యులు పరీక్షలు నిర్వహించి, మందులు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 83 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని, ప్రజల నమ్మకానికి, విశ్వసనీయతకు ఇది నిదర్శనమని అన్నారు. మైనార్టీ విద్యార్థులకు మెరుగైన విద్య కోసం జహీరాబాద్‌లో రెండు, సదాశివపేట, సంగారెడ్డి, కోహీర్‌లో ఒక్కో మైనార్టీ గురుకుల పాఠశాలలను ప్రారంభించామన్నారు. కోహీర్‌లో వక్ఫ్ భూముల సమస్యల పరిష్కారానికి అడిషనల్ కలెక్టర్‌తో విచారణ చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోహీర్ 2వ వార్డు ఎంపీటీసీ అన్నస్ కౌసర్ ఆస్పత్రిలో రోగుల సౌకర్యార్థం ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటుకు రూ.లక్ష చెక్కును మంత్రి హరీశ్‌రావుకు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ రాందాస్, సర్పంచ్ అతియా జావేద్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ స్రవంతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు యాదవ్, సర్పంచులు రవికిరణ్, నర్సింలు, రాజశేఖర్, కృష్ణ, వెంకట్‌రాంరెడ్డి, ఎంపీటీసీ అనిత సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన

జహీరాబాద్: పట్టణంలో రూ.10కోట్ల వ్యయంతో చేపట్టే డీసీఎంఎస్ షాపింగ్ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులకు సోమవారం రాత్రి మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్ కృషి చేస్తున్నారని, కాంప్లెక్సు నిర్మాణంతో డీసీఎంఎస్ బలోపేతం అవుతుందన్నారు. ఏడాదిలోగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని సూచించారు.

కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలి


లేబర్ కమిషనర్‌కు తరలిన నాయకులు

పటాన్‌చెరు టౌన్: కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం తలపెట్టిన చలో లేబర్ కమిషనర్ ధర్నాకు పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాశం మైలారం, రామచంద్రాపురం తదితర ప్రాంతాలలో కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయడం లేదన్నారు. ఐదు సంవత్సరాలకోసారి పెరగాల్సిన జీతాలు ఎనిమిది సంవత్సరాలు గడిచినా పెరగడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను బానిసలుగా మార్చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పాండురంగారెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగాధర్, రామచందర్, వెంకట్రాం రెడ్డి, రాజు, వెంకటదాసు, తదితరులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయిలో బీజేపీని పటిష్టం చేయాలి

జహీరాబాద్: బూత్ స్థాయినుంచి బీజేపీని బలోపేతం చేయాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు సూచించారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి కల్యాణమండపంలో అసెంబ్లీస్థాయి శక్తికేంద్ర ఇన్‌చార్జిలు, సహ ఇన్‌చార్జిలు, స్వల్పకాలిక విస్తారక్‌లు, ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు డాక్టర్ రవికుమార్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పోలింగ్ బూత్ స్థాయిలోకి వెళ్లాలని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి జగన్నాథ్, అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్, మహేశ్, నటరాజ్‌గౌడ్, రాంచందర్, రాజనర్సింహ, శ్రీనివాస్‌గౌడ్, సుధీర్ భండారి, శ్రీనివాస్‌గుప్తా, వీరారెడ్డి, అడివన్న, ఏక్‌నాథ్ పాటిల్, అనిల్ రాథోడ్, పూల సంతోష్, సోమ అనిల్, నరేష్‌పాటిల్, సురేష్‌పూరి, అశోక్, రాఘవేందర్, వెంకట్ పాల్గొన్నారు.

బఫర్ జోన్‌లో నిర్మాణాలు

జిన్నారం(పటాన్‌చెరు): మాదారం గ్రామంలోని బ్రాహ్మణ చెరువును అనుకొని బఫర్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలు వేగంగా వెలుస్తున్నాయి. రెండు నెలల నుంచి ఈ నిర్మాణ పనులు జరుగుతున్నా సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోవటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల అండతోనే ఈ తంతూ జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. బఫర్ జోన్‌కు సంబంధించి సర్వే పనులు చేపట్టి, చెరువును కాపాడాలని రైతులు కోరుతున్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం


నారాయణఖేడ్: మున్సిపల్ చైర్‌పర్సన్, జెడ్పీటీసీలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నారాయణఖేడ్: మహిళా దినోత్సవ వేడుకలను టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లో సోమవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్‌లను ఘనంగా సన్మానించారు. సేవాలాల్ సంఘం నాయకులు రమేష్ చౌహాన్, శశికళ, స్వరూపారాణి పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ పేర్కొన్నారు. మార్కెట్ కమిటీలో మహిళలకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు ఐలేశ్, ప్రమోద్, శివారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అందాలు, మల్లికార్జున్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని రావుస్ గ్రూప్ ఆఫ్ స్కూల్లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కొత్తగొల్ల అనురాధ, మహిళ సంఘం సభ్యులు శైలజ, ప్రవీణ, కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణాలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్, లక్ష్మి పేర్కొన్నారు. సీపీఐ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. బుజ్జమ్మ, సీపీఐ నాయకులు తాజోద్దీన్, శంకరప్ప, సాదిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: ఆర్టీసీ డిపోలో డీఎం మల్లేశయ్య ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్టీఓ కార్యాలయం, డిపోలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది, నిత్యం బస్సుల్లో ప్రయాణిస్తూ విధులకు వెళ్లే ఉపాధ్యాయులు రామలక్ష్మి, వరలక్ష్మి, కవిత, నిర్మల, మల్లేశ్వరి, నీలమ్మ, తస్లీమ్‌సుల్తానా, జుబేరాబేగం, యమున, జానాబాయి తదితరులు కేక్ కట్‌చేశారు. అసిస్టెంట్ డీఎం ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ధనుంజయ్, మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు తదితరులు పాల్గొన్నారు. ఖేడ్ మోడల్ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పోశెట్టి నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి హరి, అధ్యాపకులు గోపాల్, అరుణ్, శ్రీశైలం, సాయిలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ


నారాయణఖేడ్: ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. హెచ్ఎంగా అక్షిత, ఎంఈఓగా భార్గవ్ , డీఈఓగా సోహెల్, కలెక్టర్‌గా నితిన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గురునాథ్, టీచర్లు రహీం, మహేశ్వర్‌రావు, తుకరాం, సంగ్రామ్ పాల్గొన్నారు.

నారాయణఖేడ్: ఖేడ్ వివేకానంద ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా షేక్ ఇమ్రాన్, కలెక్టర్‌గా అహల్య, డీఈవోగా అభిషేక్, డిప్యూటీ డీఈవోగా రిజ్వాన్, ఎంఈవోగా ఇమ్రాన్, ప్రిన్సిపాల్‌గా పద్మావతి, వైస్ ప్రిన్సిపాల్‌గా వైష్ణవి, కరస్పాండెంట్‌గా రఘు, ఉపాధ్యాయులుగా హర్షిత, అక్షిత, వర్షిణి, నీతూశ్రీ, సుస్మిత, జాహ్నవి, ఇఫ్రా, మునాజ్, సభా, వైష్ణవి, శృతి వ్యవహరించి తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబర్చిన వారిని ప్రిన్సిపాల్ స్వప్నాంజలి, కరస్పాండెంట్ సతీష్ షెట్కార్ అభినందించారు.

కొండాపూర్(సంగారెడ్డి): గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా సంతోష్, ప్రధానోపాధ్యాయురాలుగా తన్మ శ్రీ, ఉపాధ్యాయులుగా పల్లవి, రుక్మిణీ, తేజశ్రీ, అరుణ జ్యోతి, అనూష, అహ్మద్, సాబేర్, నాగరాజు, ముస్కాన్, ప్రసాద్, సాయికుమార్, సాయికిరణ్, భరత్‌కుమార్, దుర్గారెడ్డి, మనీషా వ్యవహరించారు.

సంక్షిప్త వార్తలు

◆ **గిరిజన సంఘాల నాయకుల అరెస్ట్**

జహీరాబాద్ టౌన్: గిరిజన సంఘాల నాయకులను జహీరాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని కోహీర్ పర్యటనకు వచ్చిన మంత్రి హరీశ్‌రావుకు వినతి పత్రం ఇవ్వాలని వెళ్లుతున్న లంబాడీ జేఏసీ నాయకులు బానోత్ రాజు, జహీరాబాద్ అధ్యక్షుడు రఘునాథ్ రాథోడ్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు గోపాల్ పవార్ తదితరులను ఎస్ఐ శ్రీకాంత్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

◆ **గదుల నిర్మాణానికి భూమి పూజ**

మునిపల్లి(అందోల్): తరగతి గదుల నిర్మాణానికి ఎంపీపీ శైలజా శివశంకర్ భూమి పూజా నిర్వహించారు. సోమవారం మండలంలోని కంకోల్ ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణంకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతోషమ్మ, విద్యాకమిటీ చైర్మెన్ తుల్జారాం, పంచాయతీ కార్యదర్శి సంతోష, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **పార్క్‌చేసిన వాహనాలు సీజ్**

నారాయణఖేడ్: ఖేడ్ ప్రాంతీయ ఆస్పత్రి ఆవరణలో పార్క్‌చేసిన పలు వాహనాలను సోమవారం పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రాంతీయ ఆస్పత్రి, బస్టాండ్ ఆవరణల్లో వాహనాలను పార్క్ చేయొద్దన్నారు. పార్క్ చేస్తే వాటిని సీజ్ చేస్తామని తెలిపారు.

◆ **ఘనంగా మల్లన్న జాతర**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలో సోమవారం మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించారు. చివరి రోజు కొండపోచమ్మ బోనాలు, ఘట్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బూరగడ్డ పుష్ప నగేశ్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు గోవింద్ పాల్గొన్నారు.

◆ **రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): నందికంది గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

◆ **సీసీరోడ్డు పనుల పరిశీలన**

నారాయణఖేడ్: ర్యాకల్‌లో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్ పరిశీలించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని గుత్తేదారుకు సూచించారు.

◆ **13 మందికి కోవిడ్ టెస్టులు**

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. 13 మందికి కోవిడ్ టెస్టులు నిర్వహించగా అందరికీ నెగెటివ్ వచ్చినట్లు మనోహర్ తెలిపారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

ఎంపీపీ రవీందర్‌గౌడ్


పార్టీ నాయకులతో ఎంపీపీ, వడ్డె కృష్ణ

జిన్నారం(పటాన్‌చెరు): పార్టీని బలోపేతం చేయటంలో ప్రతీ కార్యకర్త భాగస్వాములు కావాలని జిన్నారం ఎంపీపీ, కాంగ్రెస్ నేత రవీందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. నల్తూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీపీ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్టీని అభివృద్ధి చేసేలా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడు వడ్డెకృష్ణ, వైస్ ఎంపీపీ గంగు రమేశ్, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితులపై పెరిగిన దాడులు

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం


మాట్లాడుతున్న మాణిక్యం

కొండాపూర్(సంగారెడ్డి): ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో తొమ్మిదేళ్లుగా కొనసాగుతున్న బీజేపీ పరిపాలనలో దళితులపై దాడులు పెరిగాయని వీటిని ప్రతిఘటిస్తూ ఈ నెల 14న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కేవల్‌కిషన్ భవన్‌లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా విస్తత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ హిందుత్వ ఎజెండాను అమలు చేస్తు దేశంలో అలజడులకు ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అశోక్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. శివకుమార్, సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రాజు, జయరాం, మహేశ్, మల్లేశం, గంగారాం, శివ, సుధాకర్, గణపతి, శ్రీను, ప్రభు పాల్గొన్నారు.

అట్టహాసంగా హోలీ వేడుకలు


కల్హేర్(నారాయణఖేడ్): వేడుకల్లో యువకులు


నారాయణఖేడ్: వేడుకలకు హాజరైన భక్తులు

నారాయణఖేడ్: కొండాపూర్ శివార్‌సండ్ తండాలో సేవాఘడ్ దక్షిణకాళికా మాత ఆలయంలో ఆలయ పీఠాధిపతి జగదీశ్వరానంద మహరాజ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఖేడ్ జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ప్రకాష్ రాథోడ్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

హత్నూర(సంగారెడ్డి): మండలంలోని పలు గ్రామాలలో జరుపుకున్నారు. బోరుపట్ల, మాదారం, బ్రాహ్మణ గూడాలలో కామ దహనం చేశారు.

కల్హేర్(నారాయణఖేడ్): కల్హేర్, మాసాన్‌పల్లి, ఇందిరానగర్‌లో యువకులు రంగులు చల్లుకున్నారు.

పటాన్‌చెరు: ఈనెల 8న హోలీ నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. బేధభావాలను వీడి ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హోలీ నిర్వహించుకోవాలని కోరారు.

ప్రైవేటుకు తరలుతున్న విద్యార్థులు


పుర్యానాయక్ తండాలోని డీఎన్‌టీ పాఠశాల

ఝరాసంగం(జహీరాబాద్): డీఎన్‌టీ వనంపల్లి తండా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవటంతో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయిస్తున్నారని పుర్యానాయక్ తండా వాసులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుర్యానాయక్ తండా (డీఎన్‌టీ వనంపల్లి తండా) ప్రభుత్వ పాఠశాలలో 18 మంది పిల్లలు ఉన్నారని, 3 నెలలుగా సరైన విధంగా ఉపాధ్యాయులు రావటం లేదన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు 3 నెలల క్రితం సెలవుపై వెళ్ళిందని, అప్పుడప్పుడు మాత్రం ఒక ఉపాధ్యాయుడు వచ్చి, పోయే వారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను నియమించాలని పలు మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఉపాధ్యాయులను నియమించాలని వారు కోరారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): బొంతపల్లిలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి జాతర ఉత్సవాలను ఈ నెల 12 నుంచి నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓ శశిధర్, నాయకులు భద్రప్ప, శ్రీనివాస్‌రెడ్డి, వినోద్, వేణు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 26మంది వాహనదారులకు సంగారెడ్డి కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. శని, ఆదివారల్లో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 22 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేలు, మరో ముగ్గురికి రూ.3 వేలు, ఒకరికి రూ.5 వేల చొప్పున జరిమాన విధించినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో టీవీఎస్ దగ్ధం

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టీవీఎస్ దగ్ధం అయింది. పట్టణంలోని ప్రధాన రహదారిలో కొబ్బాజీ దుకాణం సమీపాన ఎదురెదురుగా వస్తున్న మోటారు బైక్, టీవీఎస్ వాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో టీవీఎస్ వాహనంకు మంటలు అంటుకుని పూర్తిగా కాలిపోయింది. ఇద్దరికి గాయాలు కావడంతో జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీలు విఫలం

నర్సాపూర్ రూరల్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీలు విఫలం అయ్యారని తెలంగాణ ప్రాంత తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డిని గెలిపించాలని మండలంలోని కాగజ్ మద్దూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు.

సైబర్ నేరాలపై అవగాహన

పెద్దశంకరంపేట(మెదక్): సైబర్ నేరాలపై సోమవారం విద్యార్థులతో కలిసి ఎస్ఐ బాలరాజు పేటలో ర్యాలీ నిర్వహించారు. ఏఎస్ఐ సునీత, ప్రిన్సిపాల్ విఠల్‌నాయక్, కస్తూర్బా విద్యాలయం, మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



